క్లుప్తంగా

నేడు గిరిజనుల సమావేశం

కొల్లాపూర్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం గిరిజనుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ భోజ్యానాయక్ వెల్లడించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంత్యుత్సవాలపై చర్చించేందుకు అధికారికంగా సమావేశం ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు కంటి శిబిరం

కందనూలు: జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనం వద్ద హైదరాబాద్ మెడివిజన్ వారిచే ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు, ఉద్యోగస్తులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు హెల్త్ కార్డుతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

నేటి నుంచి తృతీయ వార్షికోత్సవాలు

అచ్చంపేట: పట్టణంలోని శ్రీభ్రమరాంబ ఆలయంలో ఈనెల 9నుంచి తృతీయ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు నల్లపు శ్రీనివాసులు తెలిపారు. గురువారం గణపతిపూజ, శుద్ధి పుణ్యాహవాచనం, గోపూజ, భ్రమరాంబ అమ్మవారి ఆలయ ద్వితీయ వార్షిక ద్వియాహ్నిక కల్యాణ మహోత్సవ బ్రహ్మకలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, ధ్వజరోహణం, విశేషపూజలతో మంగళహారతి ఉంటుందని చెప్పారు.

రూ.10 లక్షల బీమా చెక్కు అందజేత

తెలకపల్లి: లైఫ్ ఇన్సూరెన్స్‌తో కుటుంబాలకు ఆర్థిక భద్రత, భరోసా ఉంటుందని ఏపీజీవీబీ రీజినల్ మేనేజర్ బీంసేన్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని జమిస్తాపూర్‌కి చెందిన ఓ బాధితురాలికి బ్యాంక్ అధికారులు చెక్కు అందజేశారు. గ్రామానికి చెందిన కత్తి మహేష్ విద్యుదాఘాతంతో మృతిచెందాడు. అయితే గతంలో కార్వంగ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో బీమా చేసుకున్నందున రూ.10 లక్షలు మంజూరు కాగ బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, బ్యాంక్ మేనేజర్ పరమేశ్వర్, పీల్డ్ ఆఫీసర్ తులసమ్మ, సీపీ రమేష్, శాస్త్రీ, ప్రకాష్ రెడ్డి, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధితులకు ఎల్‌ఓసీ..

తెలకపల్లి: మండల పరిధిలోని ఆలేరుకి చెందిన సాతాపురం శ్రీనివాసులు ఇటీవల కాళ్లు విరిగిపోయాయి. ఈ మేరకు ఆయనను మహబూబ్‌నగర్ ఎస్వీఎస్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించారు. అనంతరం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.లక్ష మంజూరయ్యాయి. బుధవారం ఆలేరుకి చెందిన మాజీ సర్పంచ్, మండల బీఆర్‌ఎస్ ప్రధానకార్యదర్శి కోట్ల శ్రీనివాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి మంజూరైన ఎల్‌ఓసీ లెటర్‌ను బుధవారం మర్రి జనార్దన్‌రెడ్డి బాధితులకు అందజేశారు.

ఘన సన్మానం

అచ్చంపేట: పట్టణంలోని ఇరిగేషన్‌డివిజన్–2 కార్యాలయంలో పర్యవేక్షకులుగా పనిచేస్తున్న తాజోద్దీన్ టీఎన్‌జీఓ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా డివిజన్ కార్యాలయంలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, షర్ఫోద్దీన్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

కొల్లాపూర్: పట్టణంలోని బండాయిగుట్ట వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రహరీ నిర్మాణానికి బుధవారం ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఆదిత్య లక్ష్మారావు భూమిపూజ చేశారు. ఆలయ ప్రహరీని వాస్తుప్రకారం నిర్మించనున్నారు. దాతల సహకారం, ఆలయ నిధులతో నిర్మాణ పనులు ప్రారంభించారు. నాయకులు చంద్రశేఖరాచారి, వేములవాడ రమేష్, సంతోష్, కృష్ణ, రమేష్‌గౌడ్, వెంకటేష్‌యాదవ్, కిషన్‌సింగ్, సురగాని శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌గౌడ్‌లున్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

కల్వకుర్తిరూరల్: భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు బుధవారం పిలుపునిచ్చారు. ఈ నెల 12, 13, 14వ తేదీలలో అస్సాంలోని గౌహతిలో జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాజుగౌడ్, యాదయ్య, ఆంజనేయులు, రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణాలు అందించాలి

కల్వకుర్తిరూరల్: గత ఆరు మాసాలుగా పెండింగ్‌లో ఉన్న 27 మంది రైతులకు సంబంధించిన రుణాలు వెంటనే మంజూరు చేయాలని ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ నిజాంపాషకు బుధవారం పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు.

ఆర్థిక సాయం

కోడేరు: మండలంలోని నాగులపల్లికి చెందిన అలివేల అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ మహిళా కార్యదర్శి తిరుపతమ్మ ఆమెను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సురేష్‌గౌడ్ వర్ధంతిలో పాల్గొని నివాళులర్పించారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి


ఎల్లూరులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తదితరులు

కొల్లాపూర్ రూరల్: గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎల్లూరులో మీకోసం–మీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను సమాన దృష్టితో అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో డ్రెయినేజీలు సరిగ్గా లేవని ప్రజలు ఆయన దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. విద్యుత్, తాగునీటి సమస్యలపై ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రధాన రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయిస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ ఆకస్మిక తనిఖీ


గగ్గలపల్లిలో కంటివెలుగు శిబిరాన్ని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్

నాగర్‌కర్నూల్ క్రైం: ప్రతి ఒక్కరు రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని డీఎంహెచ్‌ఓ డా. సుధాకర్‌లాల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గగ్గలపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

కోడేరు: మండలంలోని బావాయిపల్లిలో బుధవారం సర్పంచ్ కర్రెమ్మ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాశీం, కార్యదర్శి మహేష్, డాక్టర్ గురుప్రసాద్, జగన్నాథం, రవి, రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: రఘుపతిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం 458 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 32 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు.

చెంచు మహిళలకు వైద్య పరీక్షలు


చెంచుపెంటలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

మన్ననూర్: నల్లమల అటవీ లోతట్టు ప్రాంతంలోని చెంచు పెంటల్లో నివసిస్తున్న చెంచులకు హైదరాబాద్ అపోలో ఆస్పత్రి, అటవీశాఖ సంయుక్తంగా బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాపూర్, పుల్లాయిపల్లి, రాంపూర్ పెంటల్లోని చెంచులకు సీజనల్ వ్యాధులతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వైద్యపరీక్షలు చేయించుకున్న ఆయా పెంటలకు చెందిన 70 మందికి ఉచితంగా మందులు అందజేశారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు విజ్ఞప్తి మేరకు అపోలో ఆస్పత్రి యాజమాన్యం తరపున ఈ శిబిరం ఉచితంగా నిర్వహించినట్లు డీఎఫ్‌ఓ రోహిత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ గాయిత్రి మాట్లాడారు. ఈ వ్యాధికి ప్రాథమిక స్థాయిలోనే వైద్యం చేయిస్తే పూర్తిగా నయమయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో అప్పాపూర్ సర్పంచ్ గురువయ్య, వైద్య, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన


పరిశీలిస్తున్న ఎంఈఓ భాస్కర్‌రెడ్డి

తాడూరు: విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి డీ గ్రేడ్‌లో ఉన్న వారిని ఏ గ్రేడ్‌లోకి తేచ్చేందుకు కృషి చేయాలని ఎంఈఓ భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పర్వతాయిపల్లి, తుమ్మలసూగూరు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణలో నేర్చుకున్న అంశాలు, పాఠశాల, విద్యార్థులు, ఉపాధ్యాయుల రికార్డుల నిర్వహణ వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల రీడింగ్ సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కేపీ చంద్రయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

డైరీని ఆవిష్కరించిన ఎస్పీ


డైరీని ఆవిష్కరిస్తున్న ఎస్పీ మనోహర్

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పి.మనోహర్ దళిత, గిరిజన చట్టాలతో రూపొందించిన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో తరతరాలుగా వస్తున్న అంతరాలు తొలగిపోయి ఆర్థిక, సామాజికంగా ప్రజలందరూ అభివృద్ధి చెందినప్పుడే ఈ సమాజం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. దళిత, గిరిజన చట్టాలతో డైరీని తీసుకురావడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న నాయకులు కేతెపల్లి సత్యనారాయణ, భాస్కర్, హనుమంతు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌లకు ప్రాధాన్యత కల్పించాలి

వెల్దండ: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్‌లతో పాటు ఉపసర్పంచ్‌లకు ప్రాధాన్యత కల్పించాలని ఉపసర్పంచ్‌లు సంఘం మండల అధ్యక్షుడు రాజునాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పల్గుకిందితండాలో ఉపసర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సర్పంచ్‌లతో పాటు ఉపసర్పంచ్‌లకు చెక్ పవర్ కల్పించారన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో కూడ ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపసర్పంచ్‌లు నర్సింహముదిరాజ్, నిరంజన్, నర్సింహ, శ్రీను, రమేష్‌గౌడ్, సులోచనమ్మ, రమేష్‌ముదిరాజ్, లక్ష్మణ్‌నాయక్, అలీ, చిన్ననాయక్, తదితరులు ఉన్నారు.

రోడ్డు పనులను పూర్తి చేయాలి


సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి: నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్ల పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధికారులకు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో పంచాయతీ రాజ్, రోడ్లు, భవనాల శాఖ అధికారులతో నియోజకవర్గంలోని రోడ్ల పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు రవీందర్ కుమార్, జలందర్, రవితేజ, తిరుపతిరెడ్డి, దుర్గాప్రసాద్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని వేపూరుకి చెందిన రైతు లింగయ్య అనారోగ్యానికి గురికావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తలరించారు. బుధవారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆస్పత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ గోవర్దన్ తదితరులు ఉన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ


జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానిస్తున్న సర్పంచ్, అధ్యాపకులు

లింగాల: మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటారు. గురుకుల కళాశాలకు చెందిన 14 మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చడం రాష్ట్రంలోనే మొదటి సారిగా అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కె.తరుణ్(97.82), కె.నిఖిల్(72.09), పి.చిన్న (66.70) ఉత్తమ స్కోర్ సాధించారు. ఎలాంటి కోచింగ్ లేకుండా రోజు వారి బోధనలో అధ్యాపకులు జేఈఈ మెయిన్స్‌కు సిద్ధం చేశారు. అధ్యాపకుల ప్రోత్సాహంతో విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చారు. విద్యార్థులను సర్పంచ్ కోనేటి తిర్పతయ్య, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్ వినోద్‌ఖన్నా, బాలస్వామి, పీడీ వెంకటేశ్వర్లు, అధ్యాపక బృందం అభినందించారు.

కనీస వేతనాలు ఇవ్వాలని వినతి

నాగర్‌కర్నూల్‌రూరల్: పశుమిత్రులకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పశుమిత్రలు అశోక్, చైతన్య, ఇందిర, రాధ, లలిత, శిరీష, చరిత, శివ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వివక్ష

మన్ననూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దివ్యాంగులపై వివక్ష చూపిందని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు ఇస్తున్న రూ.3,016తో భారంగా ఉందన్నారు. రాష్ట్రంలో 20 లక్షలుగా ఉన్న దివ్యాంగుల సంక్షేమం కోసం రూ.10 వేల కోట్లు కేటాయించాల్సి ఉందన్నారు.

కృతజ్ఞత సభ

మన్ననూర్: అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి, సార్లపల్లి, కుడిచింతలబైలు గ్రామాలకు గతంలో విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఈ క్రమంలో ఆయా గ్రామాల ప్రజల వినతులకు స్పందించిన ఎంపీ పోతుగంటి రాములు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడి మన్ననూర్ నుంచి వటువర్లపల్లి వరకు ఎమ్మెల్యే ఉన్న సమయంలో విద్యుత్ సౌకర్యం కల్పించారు. కరెంటు సౌకర్యం కల్పించి 20 ఏళ్లు అవుతున్నందున వటువర్లపల్లి సర్పంచ్ చత్రునాయక్ అధ్యక్షతన వార్డు సభ్యులు ఎంపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నెట్ షెడ్‌లు ఏర్పాటు చేయాలి

మన్ననూర్: గ్రామాల్లో నిర్వహణలో ఉన్న వన నర్సరీలలోని మొక్కల సంరక్షణ కోసం నెట్ షెడ్‌లను ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ రామ్మోహన్ సూచించారు. బుధవారం మన్ననూర్‌లోని పురుగుల గుట్ట వద్ద ఉన్న వన నర్సరీని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటయ్య, కార్యదర్శి భీముడు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మతిస్థిమితం లేని మహిళ మృతి

కొల్లాపూర్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల కమాన్ వద్ద చిట్టెమ్మ(50) మృతిచెందింది. కమాన్ వద్ద మతిస్థిమితం లేని మహిళ కదలకుండా అలాగే ఉండడంతో ఉదయం 11 గంటల సమయంలో స్థానికులు ఆమె దగ్గరికి వెళ్లి పరిశీలించారు. ఆమె అప్పటికే మృతిచెంది ఉండడాన్ని గుర్తించారు. వెంటనే పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమాచారం ఇచ్చారు. మున్సిపల్ సిబ్బంది అక్కడికి చేరుకుని చిట్టెమ్మ మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.

మొక్కలు సిద్ధం చేయాలి

అమ్రాబాద్: వచ్చే హరితహారం నాటికి నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ రాంమోహన్ సూచించారు. బుధవారం మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం టీఏలతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులు, కూలీల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎంపీఓ వెంకటయ్య, ఏపీఓ రఘు తదితరులు ఉన్నారు.

గడపగడపకు బీఎస్పీ

కొల్లాపూర్ రూరల్: మండల పరిధిలోని ఎన్మన్‌బెట్లలో బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో గడపగడపకు బీఎస్పీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న గుడిసెలను సర్వే చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై 9 ఏళ్లు పూర్తి కావొస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు కాలేదన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పోతుగంటి బాలకృష్ణుడు, శివ, శేఖర్, వెంకటస్వామి, నాగరాజు, అరవింద్, ఆనంద్, రాధాకృష్ణ, మహేష్, భాస్కర్, పరమేష్, తదితరులు ఉన్నారు.

11నుంచి మహా అన్నదానం

దోమలపెంట (అచ్చంపేట): శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 11నుంచి ప్రారంభమవుతున్నాయి. దీంతో హైదరాబాద్‌కు చెందిన భాగ్యనగర్ శివ దీక్షా సేవా సమితి ఆధ్వర్యంలో దోమలపెంటలోని అటవీ చెక్‌పోస్ట్‌కు సమీపంలో 11 నుంచి 17వ తేది వరకు మహా అన్నదాన కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్ష్య, కార్యదర్శి జ్ఞానేశ్వర్, కిరణ్, నిర్వహణ కార్యదర్శి అరవింద్ బుధవారం తెలిపారు.

బొడ్రాయి పండుగ

అచ్చంపేట రూరల్: మండలంలోని మన్నెవారిపల్లిలో బుధవారం బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన బొడ్రాయి వద్ద గ్రామ ప్రజలందరూ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, నీరంజన్, రాహుల్‌రెడ్డి, గురునాయక్, అంజి, యుగంధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎంపీఓను సస్పెండ్ చేయాలని ధర్నా


ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు, పంచాయతీ కార్మికులు

తెలకపల్లి: ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న వెంకటయ్యను సస్పెండ్ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ తెలకపల్లి గ్రామపంచాయతీలో ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్న తుమ్మ మహేష్ పట్ల ఎంపీఓ దుర్భాషలాడారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మహేష్ ఎంపీఓకు రాతపూర్వకంగా వినతిపత్రాన్ని అందజేశారని, ఈ విషయంపై సానుకూలంగా స్పందించకుండ ఆయనను అవమానించారని పేర్కొన్నారు. వెంటనే మహేష్‌కు క్షమాపణలు చెప్పాలని నినాదాలు చేశారు. ఎంపీడీఓ చెన్నమ్మ స్పందించి క్షమాపణ చెప్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిలి రామయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అంతటి కాశన్న, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గోపస్ లక్ష్మన్, వీఆర్‌ఏ జేఏసీ జిల్లా చైర్మన్ విజయ్, బీఎస్పీ నాయకుడు శివశంకర్, అధ్యక్షుడు సైదులు, బాలరాజు, రాము, శివ, కుర్వమ్మ, కృష్ణయ్య, గురువమ్మ, అక్కమ్మ, యాదమ్మ, మైసమ్మ, అలివేలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ఆదరించాలి


ప్రజలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం

తాడూరు: రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమాన్ని మండలంలోని చర్లతిరుమలాపురంలో ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న అన్యాయ పాలనను అంతమొందించడానికి ప్రతి ఇంటా హాథ్ జోడో కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట తెలకపల్లి, తాడూరు జెడ్పీటీసీలు సుమిత్ర, రోహిణి, తిరుమలాపురం ఎంపీటీసీ సుశీల, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాలగౌడ్, అర్థం రవి, గోవర్ధన్ రెడ్డి, నాగం శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. బుధవారం పట్టణంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టారు.

పెద్దకొత్తపల్లి: గ్రామాల్లో ప్రజాసమస్యలను పరిష్కరించడంలో సర్పంచ్‌లు పూర్తిగా విఫలమయ్యారని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రంగినేని అభిలాష్ రావు అన్నారు. మరికల్‌లో బుధవారం హాథ్ సే హాథ్ కాంగ్రెస్ పాదయాత్రను ప్రారంభించారు.

రుణాలు చెల్లించని రైతుల భూముల్లో జెండాలు


జెండాలను పాతుతున్న డీసీసీబీ సిబ్బంది

అమ్రాబాద్: మండలంలోని మాదవానిపల్లికి చెందిన ఆద లక్ష్మీనారాయణ, మహేశ్వరాములు గతంలో అచ్చంపేట డీసీసీబీలో రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించకపోవడంతో అధికారులు బుధవారం వారి భూముల్లో జెండాలను పాతారు. ఈ గ్రామంలోనే మరో ఇద్దరు రైతులు రుణం తీసుకొని వాయిదాలు చెల్లించడం లేదని వారి భూముల్లో కూడా త్వరలోనే జెండాలను పాతుతామని డీసీసీబీ మేనేజర్ భూపాల్‌రెడ్డి, సేల్స్ అధికారి వెంకటయ్య తెలిపారు. సంబంధిత రైతులు రుణాలు చెల్లించకపోతే ఈనెల 14న స్థానిక గ్రామ పంచాయతీలో వేలం వేయనున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


మాట్లాడుతున్న ఎస్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగరావు

ఉప్పునుంతల: శాసనమండలిలో మేధావుల గొంతు ప్రతిధ్వనిస్తేనే ఉపాధ్యాయ అధ్యాపకులకు ప్రయోజనం చేకూరుతుందని ఎస్టీయూటీఎస్ బలపర్చిన ఉమ్మడి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఎమ్మెల్సీ అభ్యర్థి బి భుజంగరావు అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పునుంతల, కాంసానిపల్లి, వెల్టూర్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్టీయూ తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు మామిళ్ల సుదర్శన్, ఎస్టీయూ నాయకులు శ్రీధర్‌రావు, సతీష్, హన్మంత్‌రెడ్డి, లక్ష్మారావు, సింగోటం, కాశన్న, విక్రమ్, ఇంద్రసేనారెడ్డి, రాజు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా బండలాగుడు పోటీలు


బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

బిజినేపల్లి: ఆనందగిరి శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం బండలాగుడు పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సర్పంచ్ బాలీశ్వర్ జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బండలాగుడు పోటీలకు సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వృషభ రాజులు బండలాగుడు పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీల్లో పాల్గొన్న ఎడ్లకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశారు. పోటీదారులను పీఏసీఎస్ చైర్మన్ బాలరాజ్‌గౌడ్, ఉప సర్పంచ్ మిద్దె రాములు సన్మానించారు. ఈనెల 12వ తేది వరకు పోటీలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ తెలిపారు.

విగ్రహాల ఊరేగింపు

లింగాల: మండల కేంద్రం సమీపంలోని చెన్నంపల్లి వెళ్లే మార్గంలో ఉన్న శివాలయంలో మహాగణపతి, నందీశ్వర్ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు ఆలయంలో నిర్వహించే ఈ మహోత్సవాలను నిర్వహించేందుకు జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్, దాతలు ఏర్పాట్లు పూర్తి చేశారు. కోలాటాలు, భజనలతో విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు. అలాగే గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షబంధన్, రుత్విక్ గరణం, విగ్రహాల ధాన్యాధివాసం నిర్వహించారు. సర్పంచ్ తిరుపతయ్య పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధిపై అసెంబ్లీలో చర్చించాలి

అచ్చంపేట రూరల్: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగాన్ని విస్మరించారని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ ఆరోపించారు. బుధవారం పట్టణంలోని ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో విద్యారంగ అభివృద్ధిపై చర్చ జరపాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 10శాతం నిధులు కూడా విద్యారంగానికి కేటాయించకపోవడం దారుణమన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, క్రాంతికుమార్, హరి, మహేష్, హన్మంతు పాల్గొన్నారు.

ముగిసిన ఉర్సు

కల్వకుర్తిరూరల్: మండలంలోని జీడిపల్లిలో మూడు రోజులుగా కొనసాగిన ఉర్సు బుధవారం ముగిసింది. ఉత్సవాలకు గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు హాజరుకావడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ మేరకు దర్గాలో ప్రార్ధనలు జరిపారు.

వాహనాల వేలంతో భారీ ఆదాయం

కల్వకుర్తిరూరల్: నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నల్లబెల్లం, నాటు సారా తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు బుధవారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో వేలం వేశారు. ఎక్సైజ్ జిల్లా అధికారి ఫయాజుద్దీన్ ఆధ్వర్యంలో 18 వాహనాలకు వేలం పాట నిర్వహించారు. వేలంలో రూ.8,79,760 ఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు.

భవన నిర్మాణానికి భూమిపూజ

కల్వకుర్తిరూరల్: మండలంలోని తర్నికల్‌లో మత్స్యకారుల ముదిరాజ్ భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు భానుచందర్ ఆధ్వర్యంలో భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో రుక్మద్దిన్, సురేశ్‌గౌడ్, శ్రీనివాసులు, వెంకటయ్య, సాయిలు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శ్రావణ్‌కుమార్

కోడేరు: మండల పరిషత్ కార్యాలయానికి ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శ్రావణ్‌కుమార్ విధుల్లో చేశారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీఓ ప్రభాకర్ బదిలీపై వెళ్లారు. వంగూరు మండలం ఎంపీడీఓగా పవన్‌కుమార్ కోడేరుకు బదిలీపై వచ్చారు. అయితే ఒక రోజు విధుల్లో చేరి మరుసటి రోజు నుంచి సెలవుపై వెళ్లారు. ఎంపీఓగా ఉన్న శ్రావణ్‌కుమార్‌కు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలను అప్పగించారు.

దళితరత్న అవార్డు గ్రహీతకు సన్మానం

కల్వకుర్తిరూరల్: రాష్ట్ర స్థాయి దళితరత్న అవార్డు గ్రహీత రాంపర్వతాలును బుధవారం ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను గుర్తించి ఇటీవల దళితరత్న అవార్డు అందజేశారన్నారు. ఈ మేరకు ఆయనను బీజేపీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి మెమోంటో అందించారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, రాఘవేందర్‌గౌడ్, నరసింహ, రవిగౌడ్, ప్రవీణ్, కిషోర్, రాజేందర్ పాల్గొన్నారు.